# తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలలో మన వాటా


*శాసన సభ్యులు, ఎంపిలుగా గెలిచినవారు కులాలవారీగా....*

రాజకీయాల్లో మన వాటా


## 'కాకినాడ' నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.పి | పార్టీ |
|---|---|---|
| 1971 | డా॥ మల్లిపూడి శ్రీరామ సంజీవిరావు | కాంగ్రెస్ |
| 1977 | డా॥ మల్లిపూడి శ్రీరామ సంజీవిరావు | కాంగ్రెస్ |
| 1980 | డా॥ మల్లిపూడి శ్రీరామ సంజీవిరావు | కాంగ్రెస్ |
| 1984 | తోట గోపాలకృష్ణ | టిడిపి |
| 1989 | మల్లిపూడి మంగపతి పల్లంరాజు | కాంగ్రెస్ |
| 1991 | తోట సుబ్బారావు | టిడిపి |
| 1996 | తోట గోపాలకృష్ణ | టిడిపి |
| 1999 | ముద్రగడ పద్మనాభం | టిడిపి |
| 2004 | మల్లిపూడి మంగపతి పల్లంరాజు | కాంగ్రెస్ |

'కాకినాడ' లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచిన ఎం.పి.లు డా॥ మల్లిపూడి శ్రీరామ సంజీవిరావు, తోట గోపాలకృష్ణ, తోట సుబ్బారావు, మల్లిపూడి మంగపతి పల్లంరాజు, ముద్రగడ పద్మనాభంలు ఇదే నియోజకవర్గం నుండి ఓటమిని కూడా చవిచూశారు. కాపులు జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్న లోక్‌సభ నియోజకవర్గాలలో కాకినాడ కూడా ప్రముఖంగా నిలుస్తుంది. కాగా డా॥మల్లిపూడి శ్రీరామసంజీవిరావు కేంద్రమంత్రిగా, జాతీయస్థాయి నాయకునిగా చక్రం తిప్పారు. వీరి కుమారులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు కూడా కేంద్రమంత్రిగా రాణించారు.



మల్లిపూడి శ్రీరామ సంజీవిరావు



తోట సుబ్బారావు



ముద్రగడ పద్మనాభం

## 'రాజమండ్రి' నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.పి | పార్టీ |
|---|---|---|
| 1952 | నల్లారెడ్డి నాయుడు | సోషలిస్టు |
| 1998 | గిరిజాల వెంకటస్వామి నాయుడు | బిజెపి |




మల్లిపూడి మంగపతి పల్లంరాజు

## శాసన సభ్యులు

## బూరుగుపూడి నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ పార్టీ |
|---|---|---|
| 1989 | బదిరెడ్డి అప్పన్నదొర | కాంగ్రెస్ |

89లో గెలుపొందిన బదిరెడ్డి అప్పన్నదొర 94, 99 అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయారు. 2009 ఎన్నికలకు ఈ నియోజకవర్గం రద్దయ్యింది.



గిరిజాల వెంకటస్వామి నాయుడు

## రాజమండ్రి నియోజకవర్గం



రౌతు సూర్యప్రకాశరావు

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1989 | పోతుల వీరభద్రరావు | కాంగ్రెస్ |
| 2004 | రౌతు సూర్యప్రకాశరావు | కాంగ్రెస్ |

రాజమండ్రి నియోజకవర్గంలో 27% ఓట్లు ఉండి నియోజకవర్గంలో ఓటర్ల రీత్యా ప్రథమస్థానంలో ఉన్నారు. వరుసగా దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కడియం నియోజకవర్గం



జక్కంపూడి రామమోహనరావు

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1978 | పాటంశెట్టి అమ్మిరాజు | జనతా |
| 1983 | గిరిజాల వెంకటస్వామినాయుడు | టిడిపి |
| 1985 | వడ్డి వీరభద్రరావు | టిడిపి |
| 1989 | జక్కంపూడి రామమోహనరావు | కాంగ్రెస్ |
| 1994 | వడ్డి వీరభద్రరావు | టిడిపి |
| 1999 | జక్కంపూడి రామ్మోహనరావు | కాంగ్రెస్ |
| 2004 | జక్కంపూడి రామ్మోహనరావు | కాంగ్రెస్ |

1983లో టిడిపి అభ్యర్థిగా గెలిచిన గిరిజాల వెంకటస్వామినాయుడు 98లో బిజెపి అభ్యర్థిగా రాజమండ్రి ఎం.పి.గా గెలిచి సంచలనం సృష్టించారు. కడియంలో మూడు పర్యాయాలు గెలిచిన రికార్డుతో పాటు రాష్ట్రమంత్రిగా కూడా జక్కంపూడి రామ్మోహనరావు చరిత్రలో నిలిచిపోయారు. కడియం అసెంబ్లీ నియోజకవర్గంలో కాపులు 30% వరకూ ఓటర్లుగా ఉండి నియోజకవర్గంలో ప్రథమస్థానంలో ఉన్నారు. 2009 ఎన్నికలకు కడియం, రాజమండ్రి రూరల్ నియోజకవర్గంగా మారింది.

## జగ్గంపేట నియోజకవర్గం



జ్యోతుల నెహ్రూ

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1962 | వడ్డి ముత్యాలరావు | కాంగ్రెస్ |
| 1967 | పంతం కామరాజు | ఇండిపెండెంట్ |
| 1972 | పంతం పద్మనాభం | కాంగ్రెస్ |
| 1978 | పంతం పద్మనాభం | కాంగ్రెస్ |
| 1983 | తోట సుబ్బారావు | టిడిపి |
| 1985 | తోట సుబ్బారావు | టిడిపి |
| 1989 | తోట సుబ్బారావు | టిడిపి |
| 1991(ఉప ఎన్నిక) | తోట వెంకటాచలం | కాంగ్రెస్ |
| 1994 | జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ) | టిడిపి |
| 1999 | జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ) | టిడిపి |
| 2004 | తోట వెంకటనర్సింహం | కాంగ్రెస్ |



తోట వెంకట నరసింహం

జిల్లాలో రాజకీయ ప్రముఖులైన తోట రామస్వామి బంధుబలగాల చేతుల్లోనే ఇప్పటికీ జగ్గంపేట నియోజకవర్గం ఉంది. అన్ని పార్టీల్లో ఉన్న నేతలంతా సమీపబంధువులే కావడం ఈ నియోజకవర్గంలోని ప్రత్యేకత. పంతం కామరాజు, పంతం పద్మనాభంలు సోదరులైతే, తోట సుబ్బారావు, జ్యోతుల వెంకట అప్పారావులు మేనమామ, మేనల్లుళ్ళు. తోట వెంకటాచలం

సోదరుడే తోట వెంకట నర్సింహం. తోట సుబ్బారావు 1991లో లోక్‌సభ స్థానంనుంచీ ఎం.పి.గా కూడా గెలిచారు. తోట సుబ్బారావు సోదరుడైన తోట గోపాలకృష్ణ కాకినాడ నుండి రెండుసార్లు గెలిచి ఎం.పి అయ్యి, 2004లో కాంగ్రెస్ తరపున పెద్దాపురం ఎమ్మెల్యే అయ్యారు. పంతం పద్మనాభం జగ్గంపేట నుండీ పెద్దాపురంకు తన రాజకీయ వేదికను మార్చుకొని అక్కడ రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. తోట సుబ్బారావు టిడిపి హయాంలో రాష్ట్రమంత్రిగా చక్రంతిప్పగా, పంతం పద్మనాభం కాంగ్రెస్ హయాంలో పెద్దాపురం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రమంత్రిగా ఒక వెలుగు వెలిగారు. తోట వెంకటాచలంకు అమలాపురం (తెలుగుదేశం) మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి డా॥ మెట్ల సత్యనారాయణరావు సమీప బంధువే. జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గంలో కాపులు 30% ఓటర్లుగా ఉండి ప్రథమస్థానంలో ఉన్నారు. డా॥ మెట్ల సత్యనారాయణరావుకు తోట వెంకట నరసింహం స్వయాన అల్లుడు.

## పెద్దాపురం నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1952 | తోటరామస్వామి | కాంగ్రెస్ |
| 1962 | పంతం పద్మనాభం | కాంగ్రెస్ |
| 1989 | పంతం పద్మనాభం | కాంగ్రెస్ |
| 2004 | తోట గోపాలకృష్ణ | కాంగ్రెస్ |


**తోట గోపాలకృష్ణ**

తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్ని ప్రభావితం చేసిన తోట రామస్వామి ప్రాతినిధ్యం వహించిన పెద్దాపురం నియోజకవర్గం నుండి తోట రామస్వామి రాష్ట్రమంత్రిగా 60వ దశకంలో రాష్ట్ర రాజకీయ చిత్రపటంపై తనదైన చెరగని ముద్రవేశారు. తోట రామస్వామి అనంతరం రాష్ట్రమంత్రిగా పంతం పద్మనాభం రాణించారు 1999లో ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన పంతం గాంధీమోహన్ పంతం పద్మనాభం కుమారుడే. జిల్లా రాజకీయాల్ని మలుపు తిప్పిన తోట, పంతం, జ్యోతుల కుటుంబాలన్నీ జమీందారీ కుటుంబాలుగా జిల్లాలో గుర్తింపు పొందిన కుటుంబాలే. పెద్దాపురం నియోజకవర్గంలో కూడా కాపులు 28% ఓటర్లుగా ప్రథమస్థానంలో ఉన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1955 | పర్వత గుర్రాజు | కాంగ్రెస్ |
| 1962 | ముద్రగడ వీరరాఘవరావు | ఇండిపెండెంట్ |
| 1967 | ముద్రగడ వీరరాఘవరావు | ఇండిపెండెంట్ |
| 1972 | వరుపుల జోగిరాజు | కాంగ్రెస్ |
| 1978 | ముద్రగడ పద్మనాభం | జనతా |
| 1983 | ముద్రగడ పద్మనాభం | టిడిపి |
| 1985 | ముద్రగడ పద్మనాభం | టిడిపి |
| 1989 | ముద్రగడ పద్మనాభం | కాంగ్రెస్ |
| 1994 | పర్వత సుబ్బారావు | టిడిపి |
| 1999 | పర్వత బాపనమ్మ | టిడిపి |
| 2004 | వరుపుల సుబ్బారావు | కాంగ్రెస్ |


**వరుపుల సుబ్బారావు**

ఏ పార్టీలో ఉన్నా నేతగా, వ్యక్తిగతంగా స్వతంత్రుడిలా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్త గుర్తింపు పొందిన ముద్రగడ పద్మనాభం స్వంత నియోజకవర్గం ఇది. ముద్రగడ వీరరాఘవరావు వారసుడిగా రంగప్రవేశం చేసిన ముద్రగడ పద్మనాభం రాష్ట్ర మంత్రిగా టిడిపి, కాంగ్రెస్ హయాంలో రాణించి కాపులను బిసిలలో చేర్చాలనే ఉద్యమస్ఫూర్తితో నిరాహారదీక్షలు చేపట్టి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏ పార్టీనైనా, శాసించే స్థాయికి ఎదిగిన నాయకులు. కాకినాడ లోక్‌సభనుండి ఎం.పి.గా ఒక పర్యాయం గెలుపొందారు. 2004లో ఓటమినొందినా

తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. పర్వత గుర్రాజు పర్వత సుబ్బారావులు తండ్రీ కొడుకులే. ఒక పర్యాయం పర్వత సుబ్బారావు శ్రీమతి పర్వత బాపనమ్మ గెలిచారు. ఆరుసార్లు ముద్రగడ కుటుంబం మూడుసార్లు పర్వత కుటుంబం కైవసం చేసుకున్న ప్రత్తిపాడుని తాజాగా 2004లో వ॥ఔ॥రుపుల సుబ్బారావు దక్కించుకున్నారు. ప్రత్తిపాడులో సైతం కాపులు 30% ఓటర్లుగా ప్రథమస్థానంలో ఉన్నారు.

## తుని నియోజకవర్గం

తూర్పుగోదావరి జిల్లా తుని నియోజకవర్గం నుండి 1972లో బి.కె.దొర, 1994లో ఎం.వి. చలపతిరావులు పోటీ చేసి ఓడిపోయారు. తుని నియోజకవర్గంలో కాపులు 27% ఓటర్లుగానున్నారు. తుని నియోజకవర్గంలో ప్రథమస్థానంలో ఉన్న ఓటర్లు కాపులే... తుని నియోజకవర్గాన్ని దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పిఠాపురం నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1967 | వై. సూర్యనారాయణమూర్తి | కాంగ్రెస్ |
| 1972 | వై.సూర్యనారాయణమూర్తి | కాంగ్రెస్ |
| 1978 | కెవిసిహెచ్ మోహనరావు | కాంగ్రెస్ |
| 1983 | వెన్నా నాగేశ్వరరావు | టిడిపి |
| 1985 | వెన్నా నాగేశ్వరరావు | టిడిపి |
| 1989 | కెవిసిహెచ్ మోహనరావు | కాంగ్రెస్ |
| 1994 | వెన్నా నాగేశ్వరరావు | టిడిపి |
| 1999 | సంగిశెట్టి వీరభద్రరావు | ఇండిపెండెంట్ |
| 2004 | పెండెం దొరబాబు | బిజెపి |



పెండెం దొరబాబు

కె.వి.సి.హెచ్. మోహనరావు కొంతకాలం మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. పిఠాపురంలో కాపులు 40%కి పైగా ఓటర్లుగా ప్రథమస్థానంలో ఉన్నారు.

**తూర్పు గోదావరి జిల్లాలో 1952 నుంచి నేటివరకు జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో గెలుపొందిన స్థానిక తెలగ కాపులు, బలిజ కాపులు, ఒంటరి దొరలు, తూర్పు కాపులు 51 మంది మాత్రమే. కాగా, స్థానికేతరులైన కమ్మలు 26మంది కావడం గమనార్హం. దీనిని బట్టి జిల్లాలో తెలగ బలిజ కాపులు, ఒంటరులు, తూర్పు కాపులలో రాజకీయ చైతన్యం ఉందా? లేదా? అని జిల్లాలోని రాజకీయ నాయకులు పునరాలోచించుకోవాలి.**

## సంపర నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1978 | మట్టా వెంకటరమణ | కాంగ్రెస్ |

1978లో మట్టా వెంకటరమణ విజయం సాధించి, 83లో ఓడిపోయారు. 1985లో వై.భూలోకరాయుడు 1994లో పంతం గాంధీ మోహన్ ఇక్కడి నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2009 ఎన్నికలకు ఈ నియోజకవర్గం రద్దయ్యింది.

## కాకినాడ నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1955 | మల్లిపూడి పల్లంరాజు | కాంగ్రెస్ |

మల్లిపూడి పల్లంరాజు 1955లో గెలుపొంది రాష్ట్రమంత్రిగా పదవిని నిర్వహించారు. పల్లంరాజు కుమారుడు ఎం.ఎస్. సంజీవరావు కాకినాడ లోక్‌సభ నుండి మూడుసార్లు విజయం సాధించి కేంద్రమంత్రిగా చక్రం తిప్పారు. ఈయన కుమారుడు మల్లిపూడి మంగపతి పల్లంరాజు 1989లో కాకినాడ నుండి లోక్‌సభకు ఎంపికై, 99లో కాకినాడ అసెంబ్లీకి పోటీచేసి ఓడిపోయి, తిరిగి 2004 ఎన్నికల్లో కాకినాడ ఎం.పి.గా గెలిచి కేంద్రమంత్రి అయ్యారు. ఇలా మల్లిపూడి కుటుంబం కాకినాడలో విడదీయరాని బంధాన్ని ముడివేసుకుంది.

కాకినాడ లోక్‌సభ ఆది నుండీ మల్లిపూడి, తోట, ముద్రగడ కుటుంబాల చుట్టూతా తిరుగుతూ వస్తోంది. మల్లిపూడి పల్లంరాజు, మల్లిపూడి సంజీవరావు, మల్లిపూడి మంగపతి పల్లంరాజులు తాత, తండ్రి కుమారులు కావడం ఒక విశేషమైతే మూడు తరాల వారూ ఒక ప్రత్యేకమైన పెద్ద తరహా

రాజకీయాలకు పెట్టింది పేరు. కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కాపులు 27% ఓటర్లుగా ప్రథమస్థానంలో ఉన్నారు. కాకినాడ లోక్‌సభను విశేషంగా ప్రభావితం చేసే ఓట్లు ఇవి.

## తాళ్ళరేవు నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1983 | చిక్కాల రామచంద్రరావు | టిడిపి |
| 1985 | చిక్కాల రామచంద్రరావు | టిడిపి |
| 1989 | చిక్కాల రామచంద్రరావు | టిడిపి |
| 1994 | చిక్కాల రామచంద్రరావు | టిడిపి |
| 1999 | చిక్కాల రామచంద్రరావు | టిడిపి |


చిక్కాల రామచంద్రరావు

చిక్కాల రామచంద్రరావు తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రమంత్రిగా ఎంతగానో రాణించారు. కాకినాడ లోక్‌సభకు 96 ఉప ఎన్నికలలో పోటీ చేసి ఒకసారి, 2004 అసెంబ్లీ ఎన్నికల్లోనూ చిక్కాల ఓడిపోయారు. అయితే తాళ్ళరేవు అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో వరుసగా ఐదుసార్లు గెలిచిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన శ్రీమతి కామిశెట్టి సత్యబాల కూడా కాపు సామాజిక వర్గానికి చెందినవారే. 2009 ఎన్నికలకు ఈ నియోజకవర్గం రద్దయ్యింది.

## రామచంద్రాపురం నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1967 | నున్న వీర్రాజు | ఇండిపెండెంట్ |
| 1970(ఉపఎన్నిక) | ఎం.ఎస్. సంజీవరావు'ఏకగ్రీవం' | ఇండిపెండెంట్ |
| 1994 | తోట త్రిమూర్తులు | ఇండిపెండెంట్ |
| 1999 | తోట త్రిమూర్తులు | టిడిపి |


తోట త్రిమూర్తులు

మల్లిపూడి పల్లంరాజు కుమారులు మల్లిపూడి శ్రీరామసంజీవి రావు ఏకగ్రీవంగా ఎన్నికై అరుదైన గౌరవాన్ని అందుకుని తన రాజకీయ పయనాన్ని మొదలుపెట్టిన నియోజకవర్గం రామచంద్రాపురం. లోక్‌సభ ఎం.పి.గా మూడుసార్లు కాకినాడ నుండి గెలిచి ఎం.ఎస్. సంజీవిరావు కేంద్రమంత్రి కాగలిగారు. 94,99 ఎన్నికల్లో తోట త్రిమూర్తులు తిరిగీ రామచంద్రాపురాన్ని కాపుల ఖాతాలో జమచేశారు.

## ఆలమూరు నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1967 | (పామర్రుని॥వ)సంగీత వెంకటరెడ్డి | ఇండిపెండెంట్ |
| 1972 | (పామర్రుని॥వ)గాదం కమలాదేవి | కాంగ్రెస్ |
| 1978 | సంగీత వెంకటరెడ్డి | కాంగ్రెస్ |
| 1989 | సంగీత వెంకటరెడ్డి | కాంగ్రెస్ |


సంగీత వెంకటరెడ్డి

1977 వరకూ పామర్రుగా నుండి తరువాత 78 నుండి ఆలమూరు నియోజకవర్గంగా ఏర్పడిన ఈ నియోజకవర్గం నుండీ జమీందార్లైన ఎస్.బి.పి.కె. రామారావు, ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణ రావులను వరుసగా ఓడించి సంగీత వెంకటరెడ్డి చరిత్ర సృష్టించడమేకాక రాష్ట్రమంత్రిగా రాజకీయాల్లో చక్రం తిప్పారు. 94 నుండీ ఇప్పటి వరకూ కాపులు దక్కించుకోలేకపోతున్న నియోజకవర్గం ఇది. 29% ఓటర్లుగానుండి ప్రథమస్థానంలో కాపులున్న నియోజకవర్గం ఆలమూరు. 2009 ఎన్నికలకు 'మండపేట' కేంద్రంగా మారింది.

## అమలాపురం నియోజకవర్గం



డా॥ మెట్ల సత్యనారాయణరావు

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1978 | పి.వి. రామారావు | జనత |
| 1983 | డా॥ మెట్ల సత్యనారాయణరావు | టిడిపి |
| 1994 | డా॥ మెట్ల సత్యనారాయణరావు | టిడిపి |
| 1999 | డా॥ మెట్ల సత్యనారాయణరావు | టిడిపి |

డా॥ మెట్ల సత్యనారాయణరావు మూడుసార్లు గెలుపొంది రెండుసార్లు ఓటమి చెందారు. డా॥ మెట్ల సత్యనారయణరావు రాష్ట్రమంత్రిగా రాణించారు. డాక్టర్ మెట్ల కాకుండా అమలాపురం నియోజకవర్గం నుండి 1978లో డి. నాగేశ్వరరావు, 2004లో నల్లా సూర్యచంద్రరావు (ఇండిపెండెంట్) తాడి తాతారావు (కాంగ్రెస్)లు ఇక్కడ్నుంచీ పోటీచేసి ఓడిపోయారు. లోగడ నల్లా సూర్యచంద్రరావు కాపు రిజర్వేషన్ పోరాట సమితి తరపున కాపుల ఐక్యత, చైతన్యం, కాపుల హక్కుల సాధనకై పరిశ్రమిస్తూ కోనసీమలో పట్టుసాధించిన నాయకులు. 2005వ సం॥ జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో నల్లా సూర్యచంద్రరావు తన సోదరుడు నల్లా విష్ణుమూర్తిని కాంగ్రెస్ తరపున మునిసిపల్ ఛైర్‌పర్సన్‌గా గెలిపించుకున్నారు. 30% ఓటర్లుగా కాపులున్న నియోజకవర్గం అమలాపురం. నియోజకవర్గంలో కాపుల ఓట్లు ద్వితీయస్థానంలో ఉన్నాయి. 1978లో యం.యల్.ఏ.గా గెలిచిన పి.వి. రామారావు కేంద్ర మాజీ మంత్రి పి.వి. రంగయ్యనాయుడు సోదరుడే. 2009 ఎన్నికలకు షెడ్యూలు కులాలకు ఈ నియోజకవర్గం రిజర్వ్ చేశారు.




బండారు సత్యానందరావు

## కొత్తపేట నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1994 | బండారు సత్యానందరావు | టిడిపి |
| 1999 | బండారు సత్యానందరావు | టిడిపి |

32%కి పైగా ఓటర్లు కాపులున్న నియోజకవర్గం కొత్తపేట. 2004లో బండారు సత్యానందరావు ఓడిపోయారు. ఎప్పటికీ కాపులు తమ నియోజకవర్గంగా నిలబెట్టుకోవాల్సిన నియోజకవర్గం కొత్తపేట.



పర్వత సత్యనారాయణమూర్తి

## రాజోలు నియోజకవర్గం

| సంవత్సరం | ఎం.ఎల్.ఏ | పార్టీ |
|---|---|---|
| 1967 | నయనాల గణేశ్వరరావు | కాంగ్రెస్ |

1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎం. గంగయ్య అనంతరం తిరిగీ కాపులకు ఏ పార్టీ కూడా రాజోలు నియోజకవర్గం నుండి పోటీచేసే అవకాశాన్ని కల్పించలేదు. రాజోలు నియోజకవర్గంలో 40 వేల వరకూ కాపుల ఓట్లున్నాయి. ఓటర్లు 28% కాపులుండి, నియోజకవర్గంలో ద్వితీయ స్థానంలో ఉన్నారు. 2009 ఎన్నికలకు ఈ నియోజకవర్గం షెడ్యూలు కులాలకు రిజర్వు చేశారు.

# 2009 శాసనసభ ఎన్నికలు



వంగా గీత

## తూర్పుగోదావరి జిల్లా

| నియోజకవర్గం | పార్టీ | విజేత |
|---|---|---|
| ప్రత్తిపాడు | తెలుగుదేశం | పర్వత సత్యనారాయణమూర్తి |
| పిఠాపురం | ప్రజారాజ్యం | వంగా గీత |
| కాకినాడ రూరల్ | ప్రజారాజ్యం | కురసాల కన్నబాబు |

| | | |
|---|---|---|
| పెద్దాపురం | ప్రజారాజ్యం | పంతం గాంధీమోహన్ |
| కొత్తపేట | ప్రజారాజ్యం | బండారు సత్యానందరావు |
| రాజమండ్రి సిటీ | కాంగ్రెస్ | రౌతు సూర్యప్రకాశరావు |
| జగ్గంపేట | కాంగ్రెస్ | తోట వెంకటనరసింహం |



**పంతం గాంధీమోహన్**

కాగా, ప్రత్తిపాడు నుండి తోట నవీన్, రామచంద్రాపురం నుండి తోట త్రిమూర్తులు, జగ్గంపేట నుండి జ్యోతుల వెంకట అప్పారావు, రాజమండ్రి రూరల్ నుండి రవణం స్వామినాయుడు, రాజానగరం నుండి ముత్యాల శ్రీనివాసూ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థులుగా హొరాహొరీగా పోరాడినా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. పిఠాపురం నుండి ముద్రగడ పద్మనాభం, రాజమండ్రి రూరల్ నుండి జక్కంపూడి విజయలక్ష్మి, ప్రత్తిపాడు నుండి పరుపుల సుబ్బారావు, కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసి ఓడిపోగా జగ్గంపేట నుండి జ్యోతుల చంటిబాబు తెదేపా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు.

---

# 2014 శాసన సభ ఎన్నికలు

| నియోజకవర్గం | పార్టీ | విజేత |
|---|---|---|
| పెద్దాపురం | తెలుగుదేశం | నిమ్మకాయల చినరాజప్ప |
| ప్రత్తిపాడు | వైకాపా | వరుపుల సుబ్బారావు |
| రాజమండ్రి సిటీ | భాజపా | డా॥ ఆకుల సత్యనారాయణ |
| జగ్గంపేట | వైకాపా | జ్యోతుల నెహ్రూ |
| తుని | వైకాపా | దాడిశెట్టి రాజా |
| రామచంద్రాపురం | తెదేపా | తోట త్రిమూర్తులు |



**నిమ్మకాయల చినరాజప్ప**



**పి.వి. రంగయ్య నాయుడు**



**దాడిశెట్టి రాజా**



**ఆకుల సత్యనారాయణ**



**కురసాల కన్నబాబు**

# మరికొందరు ముఖ్య నేతలు



**జక్కంపూడి విజయలక్ష్మి**



**సునీల్ చలమలశెట్టి**



**కందుల దుర్గేష్**



**సోము వీర్రాజు**

# 2019 శాసనసభ ఎన్నికలు

| నియోజకవర్గం | యం.ఎల్.ఎ. | పార్టీ |
|---|---|---|
| తుని | దాడిశెట్టి రాజా | వైకాపా |
| పిఠాపురం | పెండెం దొరబాబు | వైకాపా |
| ప్రత్తిపాడు | పర్వత శ్రీపూర్ణ చంద్రప్రసాద్ | వైకాపా |
| జగ్గంపేట | జ్యోతులచంటిబాబు | వైకాపా |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు | వైకాపా |
| రాజానగరం | జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ | వైకాపా |
| పెద్దాపురం | నిమ్మకాయల చినరాజప్ప | తెదేపా |



జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్


కురసాల కన్నబాబు రాష్ట్ర మంత్రిమండలిలో స్థానం సంపాదించుకోగా దాడిశెట్టి రాజా ప్రభుత్వ విప్‌గా, జక్కంపూడి రాజా ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమం, అభివృద్ధి శాఖ ఛైర్మన్‌గా పదవులు పొందారు.



జ్యోతుల చంటిబాబు



పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్







గాజుల బలిజ మహిళ

ఫోటో : ఎడ్గర్ థర్‌స్టన్

ఇటువంటి వందలాది అరుదైన ఛాయాచిత్రాలతో!